తుంగతుర్తిలో పెరిగిన ఓటర్లు

- అసెంబ్లీ ఎన్నికల కంటే 4248 మంది ఓటర్లు అధికం
- మొత్తం ఓటర్ల సంఖ్య 2,59,265

తిరుమలగిరి : తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య పెరిగింది. గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 2,55,017 మంది ఓటర్లు ఉండగా తాజాగా ఎన్నికల కమిషన్ ప్రకటించిన జాబితాలో ఓటర్ల సంఖ్య 2,59,265కు చేరింది. దీంతో నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల కంటే 4248 ఓటర్లు అధికంగా పెరిగారు. పెరిగిన ఓటర్లలో పురుషులు 1141 మంది, మహిళలు 3107 మంది ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం ఓటర్ల సంఖ్య పెరగడంతో లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్ల ప్రభావం ఉత్కంఠగా మారింది.

స్వల్పంగా పెరిగిన మహిళా ఓటర్లు..

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పురుష ఓటర్లు 1,27,578 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,27,431 మంది ఉన్నారు. అప్పుడు 147 మంది పురుష ఓటర్లు అధికంగా ఉన్నారు. ప్రస్తుతం పురుష ఓటర్లు 1,28,719 మంది ఉండగా మహిళా ఓటర్లు 1,30,539 మంది ఉన్నారు. ఇతరులు ఏడుగురు ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 1820 మంది అధికంగా ఉన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో ఓటర్ల సంఖ్యలో తుంగతుర్తి నియోజకవర్గం 2వ స్థానంలో ఉంది.



తుంగతుర్తిలోని సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయం

పోలింగ్ శాతంపై అంచనా..

తుంగతుర్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య పెరగడంతో అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన పోలింగ్ శాతం కంటే లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరుగుతుందని నాయకులు అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 87.64 శాతం పోలింగ్ నమోదైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు లేని పలువురు యువత కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు

మండలం	పోలింగ్ బూత్	ఓటర్లు
మోత్కూరు	31	27074
అడ్డగూడూరు	30	22769
శాలిగౌరారం	52	40410
జాజిరెడ్డిగూడెం	32	24171
నూతనకల్	35	28582
మద్దిరాల	31	25078
తుంగతుర్తి	46	33971
నాగారం	29	24246
తిరుమలగిరి	40	32964

నోట్ : శాలిగౌరారంలో 3, మద్దిరాలలో 1, నాగారంలో 3 ఇతర ఓటర్లు ఉన్నారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం

ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశాం. నియోజకవర్గంలో 326 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు జరుగనున్నాయి. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

– పి.ఎస్.లత, సహాయ రిటర్నింగ్ ఎన్నికల అధికారి

క్లుప్తంగా

బుచ్చయ్య మృతికి సంతాపం



బుచ్చయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మామిడి బుచ్చయ్య (67) వడదెబ్బకు గురై చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. శనివారం అతడి మృతదేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పొదిల నాగార్జున, మామిడి వెంకటయ్య, పరందాములు, నాగయ్య, మధు తదితరులు ఉన్నారు.

5న కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 5వ తేదీన వరంగల్‌కు చెందిన మ్యాక్సీ విజన్ శరత్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్ రెడ్డి, సుధగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ పరీక్షలను పెన్షనర్లు, జర్నలిస్టులు, ఆరోగ్యశ్రీ కలవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎండలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

అర్వపల్లి : మండల పరిధిలోని లోయపల్లిలో శనివారం ఉపాధి హామీ కూలీలకు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీలు, రైతులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తలపై తెలియజేశారు. గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు స్థానిక పీహెచ్‌సీ సీహెచ్‌ఓ ఎల్. చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎం. శ్రీనివాస్, ఆశ కార్యకర్త జ్యోతి, సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, హమాలీలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన



ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్లు : మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, గౌడ కులస్తులు కప్పల కంఠం, గందసిరి భద్రాచలం, వీరస్వామి పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం



బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాన్ని శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు ఉదయభాస్కర శర్మ ఆధ్వర్యంలో గణ పతి, పుణ్యాహవాచనం, యోగిని దేవతాహోమం, రక్షబంధన్, సర్వోతోభద్ర మండప పూజలు చేపట్టారు. మహిళలు జలబిందెలతో బొడ్రాయికి అభిషేకం చేశారు. అనంతరం బోనాలతో ఊరేగింపు నిర్వహించి బొడ్రాయికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, కీర్తి వెంకట్రావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

చివ్వెంల : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాము దగ్ధమైన సంఘటన చివ్వెంల మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. గ్రామంలో ఓ శుభకార్యం నిమిత్తం టపాసులు కాల్చుతుండగా ఒక్కసారిగా నిప్పురవ్వలు ఎగిరి గ్రామానికి చెందిన వి. లింగయ్య గడ్డివాములో పడ్డాయి. దీంతో ఒక్కసారిగా మంటలు లేచి గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. సుమారు 200 మోపుల గడ్డి కాలినట్లు బాధితుడు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. శనివారం అనాజిపురం, దోసపహాడ్, నాగులపహాడ్, నారాయణగూడెం, నాగులపాటి అన్నారం, అన్నారం బ్రిడ్జి, పొట్లపహాడ్, అనంతారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మండలి జ్యోతి, మెడిమేలుపు దామోదర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అనుములపురి శ్రీనయ్య, దిలీప్‌రెడ్డి, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, గజ్జెల సైదిరెడ్డి, జానిమియా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..

చివ్వెంల : అభివృద్ధిపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చర్చకు సిద్ధమా అని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సవాల్ విసిరారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండ్రుగొండ, తుల్జారావుపేట, గుంపుల, తిరుమలగిరి, గుంజలూరు గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. పదేళ్లలో పట్టణ సుందరీకరణ పేరుతో దోచుకుంది నిజం కాదా.. రెండు ఎకరాల నుంచి రూ.2వేల కోట్లు ఎలా వచ్చాయి? వీటిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని జగదీష్‌రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ యువతను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బీఆర్ఎస్ కంటే ముందే ఏపీ అసెంబ్లీలో అంశాన్ని లేవనెత్తానని గుర్తు చేశారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, పెద్ది అంజయ్య, మోగదాల లక్ష్మయ్య, దొనకొండ మహేష్ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలను నమ్మొద్దు

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : రిజర్వేషన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయమని ప్రధాని నరేంద్రమోదీ చెప్పినా.. కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ గత పది సంవత్సరాల కాలంలో సాధించిన విజయాలను, అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ నెల 6న నల్లగొండలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. 7న మండల కేంద్రంలో రోడ్‌షో ఉంటుందని, ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్‌లు ఐతగాని జానయ్యగౌడ్, ఎండీ వాజిద్, మండల ప్రధాన కార్యదర్శులు చెన్ను రమణారెడ్డి, తాళ్లపల్లి మధు, తూముల సాయి పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



సూర్యాపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సతీమణి సునీత



తిరుమలగిరి : తొండ గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సతీమణి సునీత

భానుపురి : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి సతీమణి సునీత విమర్శించారు. శనివారం నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా పట్టణంలోని 41, 45వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అబద్ధాలు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం..

అర్వపల్లి : హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కోమటిపల్లి, సూర్యనాయక్‌తండా, కాసర్లపహాడ్ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు రామలింగయ్యయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, మల్లేష్, వీరన్న, సంజీవ, లొడంగి లింగరాజు, వేముల గణేష్, కసనబోయిన వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు. శనివారం తొండ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, గొలుసుల మల్లయ్య, యాకూబ్‌నాయక్, వెంకన్న, నర్సింహారెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ కన్వీనర్ రామచంద్రునాయక్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. శనివారం లింగాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధిచెప్పాలని అన్నారు. ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లపు రామాంజమ్మ, శ్రీనివాస్, పొదిల నాగార్జున, దాచేపల్లి సుధాకర్, రణపంగ సైదులు, మామిడి సైదులు, మామిడి శ్రీధర్, నర్సయ్య, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగారం : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్‌కు ప్రజలు మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. శనివారం పస్తాల గ్రామంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూరం వెంకన్న, యారాల నర్సింహారెడ్డి, మల్యాల అశోక్, కేశగాని అంజయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం



అర్వపల్లి : తిమ్మాపురంలో కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే సామేల్, డీసీసీ అధ్యక్షుడు వెంకన్నయాదవ్



నూతనకల్లులో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులతో ఎమ్మెల్యే సామేల్

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ చెప్పారు. మండల పరిధిలోని తిమ్మాపురంలో శుక్రవారం రాత్రి పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ కందుల తిరుమలరావు, కొణతం శ్రీనివాసరెడ్డి, ఆదె మురళి, కుంచం పెదరాములు, కందుకూరి ఏకస్వామి, వేములకొండ సైదులు, బింగి వెంకటయ్యలతో పాటు 100మంది వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, రత్నం లక్ష్మాజి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, కోటిరెడ్డి, వాసుదేవరెడ్డి, బొడ్డు వెంకటనర్సు, సంతోష్, లింగరాజు, బొల్లం బాలరాజు, వెంకన్న, రమేష్, రజాక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు భారీగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. శనివారం తాటిపాముల గ్రామానికి చెందిన 150 కుటుంబాలు ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేస్తుందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తరువాత ఒక్కో నియోజకవర్గానికి అర్హులైన పేదలందరికీ ఇళ్లను ఇస్తామని తెలిపారు. ఆగస్టు 15వ తేదీలోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాయిని కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, ఎర్ర యాదగిరి, సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, సుధాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : తాటిపాములలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

నూతనకల్లు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, మాజీ సర్పంచ్ ఇరుగు నాగయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్ము సూరయ్య, చలిగంటి శ్రీశైలంతో పాటు, మాజీ వార్డు మెంబర్లు మరో 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో నూతనకల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, ఇరుగు కిరణ్, అనంతుల శ్రీనివాస్, గునగంటి వెంకన్న, మణెం దశరథ, వేర్పుల లింగయ్య, రఘు, కనకటి వెంకన్న, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపుకోసం కృషిచేయాలి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపుకోసం ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం ఎర్రపహాడ్ క్రాస్ రోడ్డులోని పీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన నూతనకల్లు, మద్దిరాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మతోన్మాద ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్న మోదీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిర్వీర్యం చేసి కుటుంబ పాలన కొనసాగించిన కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్‌ను తుంగలో తొక్కాలని అన్నారు. ఆదివారం నూతనకల్లు, మద్దిరాల మండలాల కేంద్రాల్లో నిర్వహించే ప్రచార కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, పీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, మద్దిరాల, నూతనకల్లు మండలాల పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, నాగం సుధాకర్‌రెడ్డి, మద్దిరాల ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, నూతనకల్లు జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, జన్నారెడ్డి వివేక్‌రెడ్డి, పచ్చిపాల సుమతి వెంకన్న, పశుల అశోక్‌యాదవ్, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, మహేశ్వరం చంద్రకళ, తాళ్లపెల్లి సురేష్, లింగయ్య, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీకి ఓటమి తప్పదు

- సీపీఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్

మద్దిరాల : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీకి ఓటమి తప్పదని సీపీఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్ అన్నారు. గోరెంట్ల గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడే సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం..

సీపీఎం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కలపల్లి రాములు అన్నారు. శనివారం జి.కొత్తపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బలుగూరు మధు, కల్లెపల్లి భాస్కర్, జె.నర్సింహారావు, దీకొండ ఉపేందర్, పోలోజు సైదులు, రంగయ్య, కన్నె వీరన్న పాల్గొన్నారు.



జి.కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

నాగారం : సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ కోరారు. శనివారం శాంతినగర్, పస్తాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గుడుపూడి వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ కూలీలు రాములు, మల్లయ్య, వెంకన్న, రమేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

ఆత్మకూర్(ఎస్) : పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండ వెంకటరెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కమిటీ సభ్యుడు సోమిరెడ్డి దామోదర్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీని ఓడించకపోతే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సానబోయిన ఉపేందర్, నూకలగిరి ప్రసాద్ రెడ్డి, తొండల నారాయణ, మల్లయ్య పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం

తిరుమలగిరి : ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ ధరావత్ భాస్కర్ మాట్లాడారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుంపల కృష్ణారెడ్డి, హరిశ్చంద్రనాయక్, తిరుమని యాదగిరి, సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీలో పలువురి చేరిక



బీజేపీలో చేరుతున్న మంచతండా వాసులు

తుంగతుర్తి : ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని తమిళనాడు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ శ్రీనివాసన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మంచతండాకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరిన సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు, గడ్డం ఉప్పలయ్య, గాజుల మహేందర్, పందు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే పేదలకు న్యాయం

తిరుమలగిరి : కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధీన్‌దయాళ్ అన్నారు. శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఎం.యాదగిరి, ఈదునూరు జ్యోతి, హన్మంతు, మూల వెంకట్‌రెడ్డి, సోమయ్య, సుభాష్ రెడ్డి, యాదవరెడ్డి తదితరులు ఉన్నారు.

చివ్వెంల : బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ అన్నారు. శనివారం సూర్యాపేటలో నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేర్వారం లక్ష్మణ్‌రావు, పాలగాని ధనుంజయ్‌గౌడ్, జంపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న వ్యక్తికి సీఐ అభినందన



నవీన్‌ను అభినందిస్తున్న సీఐ రాజశేఖర్

సూర్యాపేట : కారులో మరిచిపోయిన లగేజ్‌తో పాటు బంగారు ఆభరణాలను నిజాయితీగా తెచ్చి బాధితులకు అప్పగించిన ఓ యువకుడిని పట్టణ సీఐ రాజశేఖర్ శనివారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అభినందించారు. హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు నవీన్‌కు చెందిన కారులో సూర్యాపేట పట్టణానికి చెందిన ఓ ఇద్దరు మహిళలు ఎక్కారు. సూర్యాపేటలో దిగాక కారులో లగేజ్ మరిచిపోయారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కారు డ్రైవర్ నవీన్ కారులో మరిచిపోయిన లగేజ్, బంగారం ఆభరణాలను తెచ్చి సీఐకి అందజేశారు. వెంటనే సీఐ బాధితులను పిలిచి వాటిని అప్పగించారు. నిజాయితీ చాటుకున్న నవీన్‌ను సీఐ అభినందించారు. ఆయన వెంట సిబ్బంది కర్ణాకర్, కృష్ణ, ఆనంద్, సైదులు, మధు తదితరులు ఉన్నారు.